రూ. కోటితో సీసీ రోడ్డు పనులు



పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్ శ్రీదేవి

కుషాయిగూడ : చర్లపల్లి డివిజన్, విద్యామారుతీ నగర్, రామకృష్ణనగర్ కాలనీల సమగ్రాభివృద్ధికి తన సంపూర్ణ తోడ్పాటును అందిస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. విద్యామారుతీనగర్, రామకృష్ణనగర్ కాలనీలో రూ.కోటితో నిర్మించ తలపెట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొత్తగా ఏర్పడిన కాలనీల్లో దశలవారీగా అభివృద్ధి పనులు చేపట్టి అభివృద్ధి పథంలో నిలిపేందుకు కృషి చేస్తానన్నారు. ఇప్పటికే తాగునీటి పైపులైన్, డ్రైనేజీ నిర్మాణ పనులు దాదాపుగా పూర్తికావచ్చాయన్నారు. కాలనీ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధిపై కార్యాచరణ చేపడతామన్నారు. కార్పొరేటర్ బొంతు శ్రీదేవి మాట్లాడుతూ.. డివిజన్‌ను అభివృద్ధి పథంలో నిలిపేందుకు తన శాయశక్తుల కృషి చేస్తున్నామని, దశలవారీగా అన్ని వసతులు కల్పిస్తామన్నారు. ఇంజినీరింగ్ ఏఈ కీర్తి, స్థానిక నేతలు పాండాల శివకుమార్‌గౌడ్, నేమూరి మహేష్‌గౌడ్, రాజేశ్వర్‌రెడ్డి, సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, నాగిళ్ల బాల్‌రెడ్డి, పోచయ్యగౌడ్, గోపాల్‌యాదవ్, శ్రీకాంత్‌యాదవ్, గొల్లూరి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్

ఘనంగా తెలంగాణ సిద్ధాంత కర్త జయంతి వేడుకలు

మల్లాపూర్ : తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ అందరికి స్ఫూర్తి ప్రదాత అని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి కొనియాడారు. మంగళవారం మల్లాపూర్ వార్డు కార్యాలయంలో జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్‌ఎస్ నేతలు రాపోలు సతీష్, తీగుళ్ల శ్రీనివాస్‌గౌడ్, పీఆర్.ప్రవీణ్, దయాకర్‌రెడ్డి, మల్లేష్, పద్మారెడ్డి, నాగరాజు, నర్సింగ్‌రావు, ఉస్మాన్, అశోక్, శ్రవణ్‌రెడ్డి, రఘు, సూర్య తదితరులు పాల్గొన్నారు.

కుషాయిగూడ : ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మంగళవారం చర్లపల్లి పారిశ్రామిక వాడలో ఘనంగా నిర్వహించారు. ఐలా చైర్మన్ జక్క రోషిరెడ్డి, సెక్రటరీ వెంకటేశ్వర్‌రెడ్డి, సీఐఏ సెక్రటరీ చంద్రశేఖర్‌రెడ్డి, హనుమాన్ ప్రసాద్, కిషోర్‌కుమార్, రాము, అవినాష్, రమణ, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జయంతి వేడుకల్లో పాల్గొన్న మేయర్ తోటకూర అజయ్

జయశంకర్‌కు నివాళులు..

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి మేయర్ తోటకూర అజయ్‌యాదవ్, కమిషనర్ రామలింగం పూలమాలలు వేసి నివాళులర్పించారు. డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతికిశోర్‌గౌడ్, కార్పొరేటర్లు దుర్గమ్మ, మహేశ్వరి, సుమన్‌నాయక్, కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

గౌతంనగర్: ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 90వ జయంతి సందర్భంగా గౌతంనగర్‌లో వివేకానంద రైజింగ్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సొసైటీ అధ్యక్షుడు కుమ్మరి రాజు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమానికి రూపురేఖలు దిద్ది ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు ఆవశ్యకతను సమాజానికి తెలియజేసిన మహా పురుషుడని కొనియాడారు. వివేకానంద రైజింగ్ సొసైటీ అధ్యక్షుడు కుమ్మరి రాజు, మహ్మద్ రషీద్, వెంకటరమణ, లచ్చయ్య, సత్యనారాయణ, బబ్బి తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి



గౌతంనగర్‌లో..



చర్లపల్లిలో ఐలా చైర్మన్ జక్క రోషిరెడ్డి

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



వైద్య శిబిరంలో పాల్గొన్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్: నీరు నిల్వ ఉండటం, పరిసరాల పరిశుభ్రత లోపించడం, తాగునీరు, కలుషితం వల్ల వివిధ రకాల వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మల్లాపూర్‌లోని మేఫ్లవర్ హైట్స్ అపార్ట్‌మెంట్‌లో ఎంటమాలజీ, వైద్యశాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరంతో పాటు దోమల వల్ల వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా కార్పొరేటర్ పన్నాల హాజరై మాట్లాడారు. కలుషిత నీటి సరఫరా నివారణకు క్లోరినేషన్ చేసి లేదా కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. ఏఎంహెచ్‌వో వెంకటరమణ, ఎంటమాలజీ ఏఈ రమేష్, కనకరాజు, మెడికల్ డిపార్ట్‌మెంట్ ఏఎన్‌ఎం. వెంకటమ్మ, సరిత, అనూష, పారిశుద్ధ్య సిబ్బంది సూపర్‌వైజర్, కనకరాజు, లక్ష్మీ, జవాన్ యాదగిరి, ప్రభాకర్, ఎంటామాలజీ సిబ్బంది, స్థానిక నేతలు పాల్గొన్నారు.

గంజాయి విక్రేతల అరెస్ట్

ముగ్గురి రిమాండ్
పరారీలో మరో నిందితుడు



నిందితులతో ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు

ఉప్పల్ : ఆంధ్రప్రదేశ్ సరిహద్దు నుంచి గంజా నగరానికి భారీఎత్తున సరఫరా చేస్తున్నారన్న సమాచారం అందుకున్న ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు సోమవారం సాయంత్రం ఉప్పల్ నాగోల్ విజయపురికాలనీ వద్ద మాటు వేసి ఉన్నారు. ఈ లోగా అనుమానాస్పద స్థితిలో ఇద్దరు యువకులు సంచరిస్తుండగా.. వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. వారి వద్ద నుంచి 100 గ్రాముల గంజాయి లభ్యమైంది. దీంతో అప్రమత్తమైన పోలీసులు మీర్‌పేటలోని ద్వారకామాయిలోని వారి ఇళ్లల్లో సైతం తనిఖీలు నిర్వహించగా.. 5,317 కేజీల గంజాయి బయటపడింది. నిందితుల్లో కరీంనగర్ ప్రాంతానికి చెందిన ఆకుల మిత్ర చైతన్య, పెద్దపల్లికి చెందిన మహమ్మద్ లతీఫ్, సిరిసిల్ల ఎల్లంతకుంట ప్రాంతానికి చెందిన దమ్మని అరవింద్‌లుగా గుర్తించారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఓంకార్ తెలిపారు. మరో నిందితుడు చరణ్ పరారీలో ఉన్నట్లు సమాచారం. సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, నరేష్‌రెడ్డి సిబ్బంది తదితరులున్నారు.

ప్రజా సమస్యలపై కార్పొరేటర్ పాదయాత్ర

కాప్రా: డివిజన్ పరిధిలోని ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి కాలనీలో పాదయాత్ర చేపట్టారు. మంగళవారం ఎల్లారెడ్డిగూడ, సింధూర్‌కాలనీ, వల్లభ్ నగర్‌లో పర్యటించిన ఆయన స్థానికులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎల్లారెడ్డిగూడలోని శ్మశానవాటికలో వెయిటింగ్‌హాల్, బాత్‌రూం, బర్నింగ్ ప్లాట్‌ఫామ్, అంతర్గత రోడ్డు, సెక్యూరిటీ రూమ్ వంటి సమస్యలను పరిష్కరించాలని, స్థానికులు విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన ఆయన సంబంధిత మున్సిపల్ అధికారులు, సిబ్బందితో కలిసి సమస్యలను అడిగి, తక్షణమే పరిష్కరించాలని సూచించారు. అనంతరం సింధూర్ కాలనీలో కొనసాగుతున్న సీసీరోడ్డు పనులను పరిశీలించి, నాణ్యత పాటించాలన్నారు. ఏఈ అభిషేక్, వర్క్ ఇన్‌స్పెక్టర్ సురేష్, హెచ్ ఎండబ్ల్యూఎస్ ఏఈ రోహిత్, స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.



శ్మశానవాటిక సమస్యలపై మాట్లాడుతున్న కార్పొరేటర్ స్వర్ణరాజ్

అక్రమ పార్కింగ్‌పై చర్యలు తీసుకోండి



మీసేవ గ్రౌండ్ వద్ద అక్రమ పార్కింగ్ ఇలా..

రామంతాపూర్: ఆర్టీసీ కాలనీలోని మీ సేవ కేంద్రం ఎదురుగా ఉన్న విశాలమైన మైదానంలో కమ్యూనిటీహాల్‌తో పాటు అమ్మవారి ఆలయం ఉంది. ఈ మైదానంలో పెద్దఎత్తున కొంతమంది తమ వాహనాలను 24 గంటలు అక్రమంగా పార్కింగ్ చేస్తున్నారు. ఈ ప్రాంగణంలోనే అమ్మవారి ఆలయం కమ్యూనిటీ హాల్‌తో పాటు సికింద్రాబాద్‌కు వెళ్లే 18 ఆర్ నెంబర్ గల బస్టాండ్ కూడా ఉంది. ఈ మైదానంలో స్థానికులు కొంత మందితో పాటు స్థానికేతరులు అనేక మంది తమ వాహనాలతో పాటు వ్యాపారాలను నిర్వహించే కమర్షియల్ వెహికిల్స్‌ని కూడా 24 గంటలు పార్క్ చేయడంతో స్థానికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఈ సేవకు పనుల నిమిత్తం వచ్చే వారు, అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తులు, కమ్యూనిటీహాల్‌కు వచ్చే స్థానికులు తమ వాహనాలకు దొరక్కపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. సికింద్రాబాద్‌కు వెళ్లే ఆర్టీసీ బస్సుకు ఇబ్బంది కలుగుతుందని, బస్సు సౌకర్యాన్ని ఆర్టీసీ నిలిపేసిందనే ఆరోపణలున్నాయి. దీనిపై ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ విభాగంతో పాటు జీహెచ్ఎంసీ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పవర్ బోర్ ప్రారంభం

మౌలాలి: వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ ఆనంద్‌బాగ్ కమ్యూనిటీహాల్ డెవలప్‌మెంట్‌లో భాగంగా మంగళవారం స్థానిక కార్పొరేటర్ రాజ్యలక్ష్మి పవర్‌బోర్‌ను ప్రారంభించారు. హార్టికల్చర్ వెంకటేష్, కాలనీవాసులు నాగరాజు, షేక్ ముంతాజిం, ప్రెసిడెంట్ రవికుమార్, తులసి, నజీర్, నర్సింగ్, సుజాత, శమ్ము తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న కార్పొరేటర్ రాజ్యలక్ష్మి

భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కమిటీ సభ్యుడి నియామకం



నవీన్‌కుమార్

అల్వాల్: భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సెంట్రల్ కమిటీ సభ్యుడిగా మల్కాజిగిరి సర్కిల్ వినాయక్‌నగర్‌కు చెందిన ఉడుత నవీన్ నియమితులయ్యారు. ఈ మేరకు కార్యవర్గ సమితి సమావేశం మంగళవారం భాగ్యనగర్‌లోని భోహితి భవన్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో ఉడుత నవీన్‌కుమార్‌ను సమితి సభ్యులు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సెంట్రల్ కమిటీ సభ్యుడిగా నియమించారన్నారు. తనపై నమ్మకంతో పదవీబాధ్యతలు అప్పగించిన ఉత్సవ సమితి సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థి అదృశ్యం

మేడిపల్లి: విద్యార్థి అదృశ్యమైన ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విహారిక కాలనీలో ఉండే కాకతీయరెడ్డి కుమారుడు గతిన్‌కృతిన్‌రెడ్డి (19) మాదాపూర్‌లో ఓ ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ చదువుతున్నాడు. 5న సాయంత్రం 6 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. ఆచూకీ కోసం కుటుంబసభ్యులు వెతికినా ఫలితం లేకపోవడంతో మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



గతిన్‌కృతిన్‌రెడ్డి

రెండోరోజు స్వచ్ఛదనం-పచ్చదనం

కుషాయిగూడ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం, పచ్చదనం రెండోరోజుకు చేరింది. మంగళవారం దోమల నివారణపై రూపొందించిన వాల్‌పోస్టర్‌ను కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఆవిష్కరించారు. దోమల నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంటమాలజీ సిబ్బంది దోమలవ్యాప్తి, నివారణ చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. వివిధ విభాగాల సిబ్బంది, నేతలు వెంకట్‌రెడ్డి, నాగిళ్ల బాల్‌రెడ్డి, గోపాల్‌యాదవ్, శ్రీకాంత్‌యాదవ్, వరలక్ష్మి, వాణి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి..

కాప్రా: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలని కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి పిలుపునిచ్చారు. మంగళవారం కాప్రా డివిజన్ షిరిడీనగర్‌లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించడం మన బాధ్యత అని, మొక్కలు పెంచితేనే జీవకోటి మనుగడ సాధ్యమని తెలిపారు. కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు రిజ్వాన్‌ఖాన్, స్థానికులు సత్తిరెడ్డి, చెన్నారెడ్డి, సత్తయ్య, నిఖిల్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, వెంకట్రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన జీవితం..

బోడుప్పల్ : మొక్కలు నాటి సంరక్షించి మన మందరం ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుదామని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం నిర్వహించిన స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కమిషనర్ రామలింగం, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతికిశోర్‌గౌడ్, స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ, మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవిగౌడ్, కార్పొరేటర్లు బింగి జంగయ్యయాదవ్, కొత్త చందర్‌గౌడ్, కో-ఆప్షన్ సభ్యులు రంగ బ్రహ్మన్‌గౌడ్ పాల్గొన్నారు.



షిరిడీనగర్‌లో మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ స్వర్ణరాజ్

కార్పొరేటర్ల అసంతృప్తి..

మల్కాజిగిరి : స్వచ్ఛదనం పచ్చదనం మల్కాజిగిరి, ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్లలో రెండోరోజు కొనసాగింది. నేరెడ్‌మెట్‌లో చెత్త లిఫ్టింగ్ చేయడానికి తగిన వాహనాలు ఏర్పాటు చేయకపోవడంపై కార్పొరేటర్ శ్రవణ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఎంసీ అజయ్‌తో తీవ్ర వాగ్వాదం జరిగింది. తనపై కార్పొరేటర్ దురుసుగా ప్రవర్తించాడని డీసీ రాజు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కొంతమంది సిబ్బంది తరచూ.. కార్పొరేటర్ తీరుతో ఇబ్బందులు ఎదురౌతున్నాయని వాపోయారు. ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ కూడా అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేయడం గమనార్హం.





దోమల నివారణపై పోస్టర్‌ను ఆవిష్కరించిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి



మాట్లాడుతున్న మేయర్ అజయ్‌యాదవ్

కేరళ బాధితులకు విరాళాల సేకరణ

మల్కాజిగిరి: కేరళ వయనాడ్ బాధితుల కోసం సీపీఎం పార్టీ మల్కాజిగిరి మండల కమిటీ విరాళాల సేకరణ కార్యక్రమం మల్కాజిగిరిలో నిర్వహించింది. మండల కార్యదర్శి కృపాసాగర్ మాట్లాడుతూ.. కేరళ విపత్తు దిగ్భ్రాంతికి గురి చేసిందని, ఆ ప్రాంత ప్రజలకు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. దాతలు సహకరించి విరాళాలు అందజేయాలని, వచ్చిన విరాళం మొత్తాన్ని రాష్ట్ర కమిటీకి అందజేస్తామన్నారు. నాయకులు నర్సింగరావు, కొండల్, మంగ తదితరులు పాల్గొన్నారు.



విరాళాలు సేకరిస్తున్న సీపీఎం నాయకులు

రోడ్డుకు మరమ్మతులు



మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ సత్యనారాయణపురంలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్డు గుంతలమయం కావడంతో వాహనదారులు, పాదచారులు ప్రమాదాల భారినపడుతున్నారని కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్‌రావుకు తెలిపారు. సానుకూలంగా స్పందించి కమిషనర్ సిబ్బందితో సత్యనారాయణపురంలోని అంతర్గత రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో వెట్‌మిక్స్ నింపి గుంతలు పూడ్చి చదును చేశారు. దీంతో కాలనీవాసులు కమిషనర్, మున్సిపల్ సిబ్బందికి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

డెంగీ వ్యాధి నివారణపై ఇంటింటి ప్రచారం

అల్వాల్ : డెంగీ వ్యాధి నివారణకు ప్రజలు భాగస్వాములు కావాలని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల శాంతిశ్రీనివాస్‌రెడ్డి, ఏఎంహెచ్ఓ మంజుల అన్నారు. అల్వాల్ సర్కిల్ డీసీ శ్రీనివాస్‌రెడ్డి సూచనల మేరకు స్వచ్ఛదనం పచ్చదనంలో భాగంగా మంగళవారం అల్వాల్ లోపి కొత్త బస్తీ తదితర ప్రాంతాల్లో ఎంటమాలజీ, శానిటేషన్, యుసీడీ స్వయం సహాయక మహిళాబృందాలు, పీహెచ్‌సీ, ఆశావర్కర్లు, సంయుక్తాధ్వర్యంలో దోమల ద్వారా వచ్చే వ్యాధులు, డెంగీ, మలేరియా, చికెన్‌గున్యా నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

మచ్చబొల్లారంలో....

మచ్చబొల్లారం డివిజన్‌లో వార్డు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో దిల్‌సుఖ్ బస్తీ తదితర ప్రాంతాల్లో విద్యార్థుల చేత అవగాహన ర్యాలీ నిర్వహించారు. వెంకటాపురం డివిజన్‌లోని శుభోదయనగర్ కాలనీలో ప్రతినిధుల ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఏఎంహెచ్ఓ మంజుల, అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ అనిల్‌కుమార్, సూపర్‌వైజర్ రాజు, గణేష్, శ్రీనివాస్ జవాన్ చిత్తారి తదితరులున్నారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

అంగన్‌వాడీ కేంద్రం సందర్శన



అంగన్‌వాడీ చిన్నారులతో కార్పొరేటర్ రమావెంకటేష్‌యాదవ్

బోడుప్పల్: బయన్నగూడలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని 24వ డివిజన్ కార్పొరేటర్ గుర్రాల రమావెంకటేష్‌యాదవ్ మంగళవారం సందర్శించారు. చిన్నపిల్లల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లల ఆరోగ్యవంతమైన జీవితం కోసం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని రకాల సదుపాయాలు సకాలంలో అందేలా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లల తల్లిదండ్రులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అలెగ్జాండర్ ఫ్లెమింగ్ సంస్మరణ సభ



నివాళులర్పిస్తున్న స్ఫూర్తి గ్రూప్ ప్రతినిధులు

కాప్రా : తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో మంగళవారం కమలానగర్ కార్యాలయంలో అలెగ్జాండర్ ఫ్లెమింగ్ సంస్మరణ సభ నిర్వహించారు. 143వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. 1881లో స్కాట్లాండ్‌లో జన్మించిన అలెగ్జాండర్ ఫ్లెమింగ్ రోగనిరోధక టీకాను కనుగొన్నారని తెలిపారు. అనేక ప్రయోగాలు చేసిన ఆయన పెన్సిలిన్‌ను కనుగొన్నాడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గొడుగు యాదగిరిరావు, జయప్రకాష్, కేకే ప్రసాద్, బాబు, పి.బి.చారి, రుక్కయ్య, రవి, జయరాజ్, దశరథ్, గౌసియా, శోభ, పార్థసారధి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గాయకుడు గద్దర్‌కు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

అల్వాల్: ప్రజా గాయకుడు గద్దర్ ప్రథమ వర్ధంతిని మంగళవారం వెంకటాపురం డివిజన్‌లోని యాదమ్మనగర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్‌లు హాజరై నివాళులర్పించారు.

ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరం



జమ్మిగడ్డ పీహెచ్‌సీలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

కాప్రా: ఏఎస్‌రావునగర్ డివిజన్ జమ్మిగడ్డలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో జిల్లా వైద్యాధికారి రఘునాథస్వామి పాల్గొని పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎంఎన్‌జే ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. జిల్లా ఉపవైద్యాధికారి సత్యవతి, ఎన్‌సీడీ అధికారి మల్లీశ్వరి, డాక్టర్ రమాదేవి, వైద్య సిబ్బంది మధురై, గీత, ప్రసన్న, కవిత, గీత, శ్యామ్‌సుందర్, గీత, పార్వతి, ఉమాపతి పాల్గొన్నారు.

సమాచార లోపంతో..

◆ జమ్మిగడ్డ పీహెచ్‌సీలో ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరం నిర్వహిస్తారని ముందస్తు సమాచారం లేకపోవడంతో పలువురు వైద్య శిబిరానికి హాజరు కాలేదు. ముందుగా సమాచారం అందిస్తే మరింత మంది హాజరయ్యేవారని స్థానికులు వాపోతున్నారు. ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించే ముందు ముందస్తు సమాచారం ప్రజలకు అందిస్తే వారు పాల్గొనే అవకాశం ఉంటుందని స్థానికులు అభిప్రాయపడ్డారు. వైద్యశిబిరాలు నిర్వహిస్తే సంబంధిత పీహెచ్‌సీ వైద్య అధికారులు, సిబ్బంది ముందస్తు సమాచారం ఇవ్వాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పరిశుభ్రతలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం



చిలుకానగర్ డివిజన్‌లో కార్పొరేటర్ గీత తదితరులు

ఉప్పల్ : స్వచ్ఛదనం, పచ్చదనం రెండోరోజు ఉప్పల్ సర్కిల్ చిలుకానగర్ డివిజన్‌లో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో పరిశుభ్రతపై కాలనీవాసులతో కలిసి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. జీహెచ్ఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు తవ్వారు .. వదిలేశారు



కాప్రా: రోడ్లను ఇష్టానుసారంగా తవ్వి వదిలేయడంతో ప్రమాదాలకు గురవుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శ్రీరాంనగర్ కాలనీలో పైపులైన్ లీకేజీతో మరమ్మతుల కోసం రోడ్డును తవ్వారు. ఈ పనులు పూర్తిచేసి దాదాపు 3 నెలలు పూర్తైన తవ్విన రోడ్డును తిరిగి వేయడం మరిచారు. దీంతో రోడ్డు మధ్యలో గుంత ఏర్పడి వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురౌతున్నారు. గత 3 నెలలుగా రోడ్డు ప్రమాదకరంగా ఉన్నా.. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220376 9912220571
9912225470 9505507657